సాక్షి
ఆదిలాబాద్
సోమవారం : 22 : జూలై : 2024



ఏడు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి నార్నూర్ మండలం చిత్తగూడ గ్రామ సమీపంలో రోడ్డు కోతకు గురైంది. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. 8లో▸



ఘనంగా గురు పౌర్ణమి

గురు పౌర్ణమి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే సాయిబాబా, దత్తాత్రేయుడి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. 9లో▸

గరిష్టం/కనిష్టం
28.0/25.0

వాతావరణం

నైరుతి ప్రభావంతో జిల్లావ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

'ఇన్‌స్పైర్' ప్రక్రియ వేగవంతం చేయాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇన్‌స్పైర్ నామినేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని డీఈవో ప్రణీత ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15వరకు గడువు ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నామినేషన్ చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు, నోడల్ ఆఫీసర్లు, ప్రైవేట్, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి రఘురమణను 9440060288, సెక్టోరియల్ అధికారి శ్రీకాంత్ గౌడ్‌ను 9440125312 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

రైతు బీమా రెన్యూవల్ చేసుకోండి

ఆదిలాబాద్‌టౌన్: రైతు బీమా పథకానికి సంబంధించి రైతులు ఈ నెల 30లోగా రెన్యూవల్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య ప్రకటనలో తెలిపారు. కొత్త పట్టాపాస్ బుక్ పొందిన రైతులు సైతం ఈ పథకం కోసం ఏఈవోల వద్ద దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందుకోసం పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం సమర్పించాలని సూచించారు.

ఉన్నత పాఠశాలల పనివేళల్లో మార్పు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలోని ఉన్నత పాఠశాలల పనివేళల్లో మార్పు జరిగినట్లు డీఈవో ప్రణీత ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు ఉంటే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఏ పాఠశాలలో కూడా పాఠశాల సమయంలో మూసి ఉంచరాదని, అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

'విలీన' సమస్యలు పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



రోడ్డుపై నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కైలాస్‌నగర్: పట్టణంలోని విలీన కాలనీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మున్సిపల్‌పరిధిలోని టీచర్స్‌కాలనీలో ఆదివారం ఆయన పర్యటించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలమయమైన కాలనీ రహదారిని పరిశీలించారు. స్థానికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మున్సిపాలిటీ నుంచి నిధులు కేటాయించకపోవడంతోనే విలీన కాలనీలు అభివృద్ధికి దూరమయ్యాయన్నారు. వీటిపై ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే సమస్యను పరిష్కారిస్తామని భరోసానిచ్చారు. అంతకుముందు స్థానిక సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కృష్ణయాదవ్ తదితరులున్నారు.

'సమగ్ర' ఉద్యోగుల హామీలు నెరవేర్చాలి

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిశారు. క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను వారు శాలువాతో సన్మానించారు. ఇందులో సమగ్ర శిక్ష అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.





ఇంద్రవెల్లి పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన బర్త్ వెయిటింగ్ రూమ్

- జిల్లాలో ఏడు పీహెచ్‌సీలలో బర్త్ వెయిటింగ్ రూమ్‌లు
- హైరిస్క్ గ్రామాల గర్భిణులకు ఇబ్బంది లేకుండా చర్యలు
- మాతా శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం

అమ్మకు.. అభయం

ఆదిలాబాద్‌టౌన్: గర్భిణులకు ప్రసవం మరో జన్మలాంటిది. కాన్పు సమయంలో వచ్చే సమస్యలకు సకాలంలో వైద్యసేవలు అందకపోతే తల్లీబిడ్డ ప్రాణాలకు పెను ముప్పే. ఏజెన్సీ పరిధి ఎక్కువగా ఉన్న జిల్లాలో ఇలాంటి సంఘటనలు గతంలో అనేకం చోటు చేసుకున్నాయి. ప్రసవ నిమిత్తం నిండు గర్భిణి సకాలంలో ఆస్పత్రికి చేరుకోకపోవడంతో తల్లి, గర్భంలో బిడ్డ చనిపోయి కుటుంబీకులకు కన్నీళ్లు మిగిల్చిన ఘటనలు కోకొల్లలు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వైద్యారోగ్య శాఖ బర్త్ వెయిటింగ్ రూమ్ (ప్రసవ నిరీక్షణ గది)లను ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో వాగులు, చెరువులు పొంగి పొర్లడం, రహదారులు సరిగ్గా ఉండకపోవడం, రోడ్డు సౌకర్యం లేని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గర్భిణులను ప్రసవానికి ఆ గ్రామాల నుంచి ఆస్పత్రికి చేర్చాలంటే అవస్థలు వర్ణనాతీతం. ఈ క్రమంలో ఏ మాత్రం ఆలస్యం అయినా తల్లీబిడ్డ ప్రాణాలు దక్కే అవకాశాలు తక్కువ. గతేడాది దంతన్‌పల్లి మండలంలో ఓ గర్భిణి ప్రసవ వేదన మరిచిపోలేం. వర్షాకాలంలో వాగు పొంగడంతో ఆమెను దాటించలేక పోయారు. ఈ క్రమంలో వాగు ఒడ్డునే ప్రసవం జరిగింది. ఇలాంటి ఘటనలకు చెక్ పెట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖాధికారులు బర్త్ వెయిటింగ్ రూమ్‌లను అందుబాటులోకి తెచ్చారు. అమ్మకు.. అభయంగా సుఖ ప్రసవాల కోసం చర్యలు చేపడుతున్నారు.

వర్షాకాలంలో ఇబ్బందులతోనే..

జిల్లాలో 18 మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 22 పీహెచ్‌సీలు, 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 61 సబ్ సెంటర్లు ఉన్నాయి. అయితే జిల్లాలో 165 గ్రామాలను హైరిస్క్‌గా అధికారులు గుర్తించారు. ఈ గ్రామాలకు వర్షాకాలంలో వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంగడం, రహదారులు సరిగ్గా ఉండకపోవడం, రోడ్లన్నీ బురదమయంగా మారడంతో గర్భిణులకు అవస్థలు ఎదురవుతున్నాయి. ఏజెన్సీ గ్రామాల్లో చాలా మంది ఇంటి వద్దే ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో రెండూ ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. అలాంటి వాటికి చెక్ పెట్టేందుకు వైద్య శాఖ చర్యలు చేపడుతుంది. తొమ్మిది నెలలు నిండిన గర్భిణులను వారం ముందుగానే బర్త్ వెయిటింగ్ రూమ్‌లకు తీసుకొస్తారు. సంబంధిత ఆశలు, ఏఎన్ఎంల ద్వారా వారికి వివరాలు అందించి ఆ పీహెచ్‌సీ పరిధిలో ఉంచుతారు.

ఏడు పీహెచ్‌సీల్లో సేవలు..

జిల్లాలో ఏడు పీహెచ్‌సీల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆదిలాబాద్, ఉట్నూర్, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, ఇచ్చోడ, బజార్‌హత్నూర్, నేరడిగొండ పీహెచ్‌సీల్లో ఈ సేవలు అందుతాయి. వీటిలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. నెలలు నిండిన సమీప గ్రామాల గర్భిణులను ఇక్కడ ఉంచుతారు. వీరికోసం ప్రత్యేకంగా బెడ్లు ఏర్పాటు చేశారు. గర్భిణులతో పాటు అటెండర్‌కు సైతం భోజన సౌకర్యం కల్పిస్తారు. ప్రసవ సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే రిమ్స్‌కు తరలిస్తారు. ఇందుకోసం జిల్లాలో '102' అంబులెన్స్ 13, జన్‌మన్ వాహనాలు 10, ఎన్‌సీహెచ్ 2 అందుబాటులో ఉంచారు. వీటిలో గర్భిణులను పీహెచ్‌సీలు, రిమ్స్‌కు తరలిస్తారు.



బజార్‌హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

బర్త్ వెయిటింగ్‌లో 85 మంది గర్భిణులు..

జిల్లాలోని బర్త్ వెయిటింగ్ రూమ్‌లను సెప్టెంబర్ వరకు కొనసాగిస్తారు. అప్పటివరకు వర్షాలు తగ్గనుండడంతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. హైరిస్క్ గ్రామాలకు సంబంధించి ప్రస్తుతం 85 మంది గర్భిణులను గుర్తించారు. జూన్ నెలలో 13 మందిని బర్త్ వెయిటింగ్ రూమ్‌లలో ఉంచారు. వీరందరికి ప్రసవం జరిగింది. జూలైలో 31 మందిని ఉంచగా, ప్రస్తుతం 10 మంది ప్రసవించారు. రిమ్స్‌లో 6, గుడిహత్నూర్‌లో 1, బజార్‌హత్నూర్‌లో 1, ఉట్నూర్‌లో 2 ప్రసవం అయినట్లు అధికారులు చెబుతున్నారు. మరో 21 మంది బర్త్ వెయిటింగ్ రూమ్‌లలో ఉంచినట్లు పేర్కొంటున్నారు. ఆగస్టులో 43 మందిని ఇక్కడికి తరలించనున్నట్లు వివరించారు.


మాతా శిశు మరణాలు అరికట్టేందుకు..



మాతా శిశు మరణాలు తగ్గించేందుకు బర్త్ వెయిటింగ్ రూమ్‌లను ఏర్పాటు చేశాం. వర్షాకాలంలో మారుమూల గ్రామాల్లో వాగులు ఉప్పొంగడంతో గర్భిణులను ఆస్పత్రులకు చేర్చడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే గర్భిణులను గుర్తించి ఈ రూమ్‌లలో ఉంచుతున్నాం. భోజనం, మందులు ఉచితంగా అందిస్తున్నాం. జిల్లాలో ఏడు పీహెచ్‌సీల్లో బర్త్ వెయిటింగ్ రూమ్‌లను ఏర్పాటు చేశాం. 165 గ్రామాలను హైరిస్క్‌గా గుర్తించాం.
– నరేందర్ రాథోడ్, డీఎంహెచ్‌వో

- పలుశాఖల్లో అధికారులు, ఉద్యోగులకు స్థానచలనం

బదిలీల పర్వం



ఆదిలాబాద్‌టౌన్: జిల్లా విద్యాశాఖలో సాధారణ బదిలీల్లో భాగంగా ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లకు స్థానచలనం కలిగింది. ఆదిలాబాద్ డీఈవో కార్యాలయంలో పనిచేస్తున్న సీహెచ్ నవీన్‌కుమార్ జగిత్యాలకు, జీపీ మహేశ్వర్ నిర్మల్‌కు బదిలీ అయ్యారు. అలాగే ఆదిలాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాలలో పనిచేస్తున్న ఎ.రవికుమార్ నిర్మల్‌కు, ఈయన స్థానంలో నిర్మల్ నుంచి ఎస్.వేణుగోపాల్ వర్మ ఇక్కడికి బదిలీ అయ్యారు. అలాగే మల్టీజోన్-1 పరిధిలో 13 మంది విద్యాశాఖ ఉద్యోగులకు స్థానచలనం కలిగింది. ఇందుకు సంబంధించి వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి బదిలీ ఉత్తర్వులను శనివారం రాత్రి జారీ చేశారు.

వైద్యారోగ్య శాఖలో..

వైద్యారోగ్యశాఖ, రిమ్స్‌లో పనిచేస్తున్న పలువురు అధికారులు, ఉద్యోగులకు స్థానచలనం కలిగింది. ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా, బోథ్ ఆస్పత్రిలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా విధులు నిర్వర్తిస్తున్న నరేందర్ రాథోడ్ ఆదిలాబాద్ డీఐవోగా బదిలీ అయ్యారు. ఇక్కడ డీఐవోగా పనిచేస్తున్న వైసీ శ్రీనివాస్‌కు పీవో డీటీటీగా బదిలీ అయింది. పీవో డీటీటీగా పనిచేస్తున్న మనోహర్ బోథ్ ఆస్పత్రిలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా బదిలీ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్లుగా డీఎంహెచ్‌వో కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డి భీంపూర్ పీహెచ్‌సీకి, భీంపూర్ పీహెచ్‌సీలో పనిచేస్తున్న మజీద్ డీఎంహెచ్‌వో కార్యాలయానికి, అలాగే అంకోలిలో పనిచేస్తున్న నాగరాణి, సొనాలలో పనిచేస్తున్న పోతన్న, బేలలో పనిచేస్తున్న శోభారాణి డీఎంహెచ్‌వో కార్యాలయానికి బదిలీ అయ్యారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో పనిచేస్తున్న సునిత బజార్‌హత్నూర్‌కు, గుడిహత్నూర్‌లో పనిచేస్తున్న సోమేశ్ డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంకు స్థానచలనం కలిగింది. అలాగే రిమ్స్‌లో పనిచేస్తున్న మమత సొనాలకు, బాపూజీ నేరడిగొండకు, నేరడిగొండలో పనిచేస్తున్న ఉమర్ భైంసాలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయానికి బదిలీ అయ్యారు. రిమ్స్‌లో పనిచేస్తున్న లక్ష్మీరమణి గుడిహత్నూర్‌కు, సుధీర్ అంకోలికు, ఫాతిమా బేలకు బదిలీ అయ్యారు. కాగా ఏడుగురు ఆఫీస్ సబార్డినేటర్లు, ఇద్దరు స్వీపర్లు, ఇద్దరు ఎఫ్ఎన్‌వోలు, ఒక డ్రైవర్‌కు కూడా బదిలీ అయినట్లు డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ తెలిపారు. అలాగే రిమ్స్‌లో పనిచేస్తున్న ఏడుగురు వైద్యులకు స్థానచలనం జరిగింది.

వ్యవసాయ శాఖలో..

వ్యవసాయ శాఖలో ఆరుగురు ఉద్యోగులకు బదిలీలు జరిగాయి. ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లకు బదిలీ జరగాల్సి ఉండగా, నలుగురికి స్థానచలనం అయింది. ఒకరు బదిలీకి గైర్హాజరైనట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య తెలిపారు. ఇద్దరు ఆఫీస్ సబార్డినేటర్లు బదిలీ అయినట్లు వివరించారు.

అటవీ శాఖలో..

అటవీ శాఖలో పలువురు అధికారులు, ఉద్యోగులకు బదిలీలు జరిగాయి. ఇచ్చోడ ఎఫ్‌డీవోగా పనిచేస్తున్న బర్నోబా హైదరాబాద్‌లోని నెహ్రూ జియోలాజికల్ పార్క్‌కు బదిలీ అయ్యారు. ఆ స్థానం ఖాళీగా ఉంది. అలాగే బేల ఎఫ్ఆర్‌ఓగా పనిచేస్తున్న అరుణ బీర్సాయిపేటకు బదిలీ అయ్యారు. ఉట్నూర్‌లో ఎఫ్ఆర్‌వోగా పనిచేస్తున్న అనిత ఉడుంపూర్‌కు బదిలీ అయ్యారు. బీర్సాయిపేట్‌లో ఎఫ్ఆర్‌ఓగా పనిచేస్తున్న మోయినొద్దీన్ జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఆదిలాబాద్ టాస్క్‌ఫోర్స్ ఎఫ్ఆర్‌ఓగా శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై జిల్లాకు రానున్నారు.

ఐసీడీఎస్‌లో..

మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో నలుగురు జూనియర్ అసిస్టెంట్లకు, ఇద్దరు ఆఫీస్ సబార్డినేటర్లకు బదిలీ జరిగినట్లు జిల్లా సంక్షేమ అధికారి సబితా తెలిపారు.

మున్సిపల్ శాఖలో..

కైలాస్‌నగర్:ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పలువురు అధికారులు, ఉద్యోగులకు స్థానచలనం కలిగింది. ఈ మేరకు మున్సిపల్ డీఎంఈ, ఆర్‌డీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో పనిచేసే పలువురు అధికారులు సైతం బదిలీ అయినప్పటికీ ఇంకా ఉత్తర్వులు అందలేదు. ఇతర జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న పలువురిని ఇక్కడికి బదిలీ చేశారు. వారి వివరాలిలా ఉన్నాయి.

అధికారి/ఉద్యోగి	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
జాదవ్‌కృష్ణ	మేనేజర్, ఆర్మూర్	ఆదిలాబాద్ రెవెన్యూ అధికారి
తౌహీదా తలాత్	సీనియర్ అసిస్టెంట్	నిజామాబాద్ కార్పొరేషన్
బి.కళ్యాణ్	సీనియర్ అసిస్టెంట్, భైంసా	ఆదిలాబాద్
బి.శంకర్	శానిటరీ ఇన్‌స్పెక్టర్, బోధన్	ఆదిలాబాద్
ఈ.అర్చన	అకౌంటెంట్ ఆఫీసర్, ఆదిలాబాద్	నిజామాబాద్ కార్పొరేషన్
ఎం.ప్రవీణ్‌రెడ్డి	అకౌంట్ ఆఫీసర్, ఆదిలాబాద్	నిజామాబాద్ కార్పొరేషన్
అన్నపూర్ణ	సీనియర్ అసిస్టెంట్	నిర్మల్ మున్సిపాలిటీ

ముసురేసింది



జలకళ సంతరించుకున్న మత్తడివాగు ప్రాజెక్టు

- పొంగుతున్న వాగులు
- నిండుతున్న జలాశయాలు

ఆదిలాబాద్‌టౌన్: నైరుతి ప్రభావంతో జిల్లాలో రెండు రోజులుగా వర్షం కురుస్తుంది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపివ్వలేదు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మళ్లీ ముసురందుకుంది. వాగులు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టుల్లో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. మొన్నటివరకు చెరువులు, వాగులు బోసిపోయి కనిపించగా, ప్రస్తుతం జలకళ సంతరించుకుంటుంది. ఈ సీజన్ మొదలైన తర్వాత ఈ వానలతోనే అధిక వర్షపాతం నమోదైంది. శనివారం నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు జిల్లాలో సాధారణ వర్షపాతం 13.5 మి.మీ.లు నమోదు కావాల్సి ఉండగా, 56.3 మి.మీ.లు కురిసింది.

అధిక వర్షపాతం..

జిల్లాలో జూన్ 1 నుంచి ఈనెల 21 వరకు మొత్తంగా పరిశీలిస్తే అధిక వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 398.4 మి.మీలు కాగా, 494.2 మి. మీ.ల వర్షం కురిసింది. 24 శాతం అధిక వర్షపాతం నమోదైంది. భీంపూర్, జైనథ్, గాదిగూడ, నార్నూర్, మావల, తలమడుగు, బజార్‌హత్నూర్, నేరడిగొండ, ఇచ్చోడలో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఆదిలాబాద్‌రూరల్, ఆదిలాబాద్‌అర్బన్‌లో అత్యధికంగా కురిసింది. ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, సిరికొండ, ఉట్నూర్‌లో అధిక వర్షపాతం నమోదైంది.

ప్రాజెక్టుల్లో పెరుగుతున్న నీటిమట్టం..

ఎగువన కురుస్తున్న వర్షాలకు తోడు జిల్లాలోనూ వానలు కురుస్తుండడంతో జలాశయాలకు ఇన్‌ఫ్లో పెరుగుతోంది. సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుతుంది.

- మత్తడివాగు ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 277.5 మీటర్లు కాగా, ప్రస్తుతం 275.90 మీటర్లకు చేరింది.196 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.
- సాత్నాల ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం 1.24 టీఎంసీ కాగా ప్రస్తుతం 0.593 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. 1,333 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు పేర్కొంటున్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ రాజర్షి షా

కైలాస్‌నగర్: జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజర్షి షా ప్రకటనలో తెలిపారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉంటూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, వంకల వైపు వెళ్లకుండా ఇతర మార్గాల్లో ప్రజలను మళ్లించాలని పేర్కొన్నారు. వాతావరణ శాఖ జారీ చేసే ప్రకటనకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వర్షాల కారణంగా కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇళ్లు, కార్యాలయాలను గుర్తించి వాటిని ఖాళీ చేసేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువులు, ప్రజలకు ప్రమాదాలు వాటిల్లకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఆశవర్కర్లు, ఏఎన్ఎంలతో అవగాహన కల్పించాలని సూచించారు.

పారిశుధ్య సమస్యలా.. సంప్రదించండి

- రేపు మున్సిపల్ కమిషనర్‌తో 'సాక్షి ఫోన్ ఇన్'

సాక్షి ఫోన్ ఇన్



ఖమర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్

కైలాస్‌నగర్: ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. పట్టణంలోని ఖాళీగా ఉన్న ప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరుగడంతో పాటు, చెత్తా చెదారం పేరుకుపోతోంది. డ్రైయినేజీలు, రోడ్లపై మురుగునీరు నిలిచి పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతోంది. దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులు పరిష్కరించేలా ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎండీ.ఖమర్ అహ్మద్‌తో ఈ నెల 23న 'సాక్షి ఫోన్ ఇన్' నిర్వహిస్తోంది. జిల్లా కేంద్రం వాసులు తమ సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా ఆయన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చు.

సమయం: మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు
సంప్రదించాల్సిన సెల్ నంబర్: 98488 90171

కదిలిన యంత్రాంగం



సేవ్‌దాస్ నగర్ వాగును పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజ్‌వీర్

- సేవ్‌దాస్ నగర్ వాగు సందర్శన
- ప్రమాద సూచికలు ఏర్పాటు
- రాకపోకల నిలిపివేత

సాక్షి ఎఫెక్ట్..

నేరడిగొండ: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే అధికారులకు సమాచారం అందించాలని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. 'వాగు.. ఇక్కట్లు' శీర్షికన 'సాక్షి'లో ఆదివారం ప్రచురితమైన ఫొటో కథనానికి అధికారులు స్పందించారు. సేవ్‌దాస్ నగర్ గ్రామ సమీపంలో గల వాగు వద్దకు వెళ్లి ప్రమాద స్థాయిని పరిశీలించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు అత్యవసరం ఉంటే అధికారులను సంప్రదించాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. వరద ప్రవాహంలో చిక్కుకొని ప్రమాదాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. వాగులు, వంకల పరీవాహక ప్రాంత ప్రజలు వెళ్లే దారిలో పంచాయతీ సిబ్బంది నిఘా పెంచాలన్నారు. ఆయన వెంట ఎంపీవో లక్ష్మణ్, ఆర్ఐ నాగోరావు, పంచాయతీ కార్యదర్శి కిశోర్, ఆయా శాఖల అధికారులున్నారు.

సల్లంగ.. సూడు తల్లి



అలయంలోని అమ్మవార్ల విగ్రహాలు

ఆషాఢ బోనాల పండుగను జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన మహిళలు నెత్తిన బోనాలతో స్థానిక అశోక్‌రోడ్‌లో గల పోచమ్మతల్లి ఆలయం, మహాలక్ష్మివాడలోని మైసమ్మ ఆలయం, డైట్ మైదానం వద్ద గల బద్ది పోచమ్మ ఆలయాలకు తరలివచ్చారు. అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తమ కుటుంబాలను సల్లంగ చూడాలని వేడుకున్నారు. – కైలాస్‌నగర్



అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పిస్తున్న మహిళలు

వావ్.. 'వాస్తాపూర్'





నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి జలపాతాలకు జలకళ సంతరించుకుంది. నిర్మల్ జిల్లా మామడ మండలంలోని వాస్తాపూర్ జలపాతానికి పర్యాటకుల తాకిడి పెరిగింది. జలపాతం చుట్టూ పచ్చని కొండలు, గుట్టలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పైనుంచి జాలువారే జల సవ్వడికి యువకులు కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేస్తున్నారు. నిర్మల్ జిల్లాతో పాటు హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, తదితర జిల్లాల నుంచి సందర్శకులు అధికసంఖ్యలో తరలివస్తున్నారు.

\- సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

ఉధృతంగా 'కుంటాల'



నేరడిగొండ: ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని కుంటాల జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జలపాతం వద్ద ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా మూడు రోజులపాటు పర్యాటకులకు అనుమతి నిలిపివేస్తున్నట్లు ఎఫ్ఆర్వో గణేశ్ తెలిపారు.

'కనకాయి'కి జలకళ



బజార్హత్నూర్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గిర్నూర్ జీపీ పరిధిలోని కడెం నదిపై గల కనకాయి జలపాతానికి జలకళ సంతరించుకుంది. గతేడాది డిసెంబర్ నుంచి జలపాతంలో నీరు లేకపోవడంతో సందర్శకుల తాకిడిలేక వెలవెలబోయింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జలపాతానికి జలకళ రావడంతో పర్యాటకుల సందడి నెలకొననుంది.

క్లుప్తంగా

బాసరలో ఎమ్మెల్సీ 'గోరటి' పూజలు



అమ్మవారి సన్నిధిలో గోరేటి వెంకన్న

బాసర: చదువుల తల్లి శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారు కొలువుదీరిన బాసర క్షేత్రాన్ని ప్రముఖ గేయ రచయిత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆదివారం సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గురుపౌర్ణమి రోజు అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆయనవెంట ఈవో విజయరామారావు, అధికారులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆదిలాబాద్టౌన్: పట్టణంలోని టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గల మార్కెట్ యార్డ్ సమీపంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. తమకు అందిన సమాచారం మేరకు పేకాటస్థావరంపై దాడులు నిర్వహించి నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి రూ.20,040 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు టూటౌన్ సీఐ కరుణాకర్రావు తెలిపారు.

కోతుల దాడిలో ఒకరికి తీవ్రగాయాలు

ఖానాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఒకరిపై కోతులు దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. కాలనీకి చెందిన అమరగోని రాజన్న ఇంటి దాబాపైకి ఎక్కగా అక్కడే ఉన్న కోతుల గుంపు ఒక్కసారిగా దాడి చేయడంతో బంగ్లాపై నుంచి కిందపడడంతో కాలు విరిగింది. కుటుంబ సభ్యులు ఆదిలాబాద్ తరలించి చికిత్స అందిస్తున్నారు. పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న కోతుల ఆగడాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

దేశీదారు పట్టివేత

కాగజ్నగర్రూరల్: మహారాష్ట్ర నుంచి కాగజ్నగర్ పట్టణానికి అక్రమంగా తరలిస్తున్న దేశీదారు మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు టాస్క్ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. గాంధీనగర్ బస్తీలో వాహనాల తనిఖీలు చేపట్టగా అనుమానాస్పదంగా వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా 1,590 (90 ఎంఎల్) బాటిళ్లు లభ్యమైనట్లు తెలిపారు. మద్యం విలువ రూ.95 వేలు ఉంటుందన్నారు. అక్రమ రవాణా చేస్తున్న తిరందాజ్ బస్తీకి చెందిన శ్రీకాంత్తో పాటు కారును కాగజ్నగర్ పట్టణ పోలీస్స్టేషన్లో అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ఫోర్స్ ఎస్సై వెంకటేశ్, సిబ్బంది మధు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఏడు గ్రామాలకు నిలిచిన రాకపోకలు



బాబేఝరి చిత్తగూడ సమీపంలో కోతకు గురైన రోడ్డు

నార్నూర్: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి బాబేఝరి గ్రామ పంచాయతీ పరిధిలోని చిత్తగూడ గ్రామ సమీపంలో రోడ్డు కోతకు గురైంది. దీంతో బాబేఝరి, చిత్తగూడ, ధన్నుగూడ, మంజరి, సుంగాపూర్ కొలాంగూడ, గోండుగూడ, తండా, చోర్గావ్ గోండుగూడ, మథురతండాకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎలాంటి ప్రమాదం జరగకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా తాడుకట్టి డెంజర్ జోన్గా ప్రకటించారు. ఎంపల్లితండా సమీపంలో లోకారి గ్రామానికి వెళ్లే రోడ్డుపై ఉన్న కల్వర్టు భారీ వర్షానికి కొట్టుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మల్లెంగి జీపీ పరిధిలోని బారిక్రావుగూడ, ఉమ్రీ పరిధిలోని చిత్తగూడ, బాబేఝరి గ్రామ పంచాయతీలోని ధన్నుగూడ గ్రామానికి వెళ్లడానికి వాగు అడ్డంగా ఉంది. భారీ వరదనీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయి ఆయా గ్రామాలు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నాయి. అత్యవసరమైతే తప్పా ప్రజలు బయటకు రావద్దని అధికారులు కోరుతున్నారు.

లోయలో పడిన కారు

- ముగ్గురికి గాయాలు
- రాత్రి 2గంటలకు ఘటన



లోయలోంచి కారు, క్షతగాత్రులను బయటకు తీస్తున్న పోలీసులు

సారంగపూర్: దట్టమైన పొగమంచు, వర్షం కారణంగా రోడ్డు సరిగా కనిపించక ఘాట్రోడ్డుపై మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి లోయలో పడిన ఘటన నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామ సమీపంలోని మహబూబాఘాట్స్పై ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్లోని సరూర్నగర్కు చెందిన రాధాకృష్ణ, ఆయన భార్య దేవికాకళ్యాణి, కుమారుడు ప్రేమ్తో కలిసి మహారాష్ట్రలోని నాగాపూర్కు తమ కారులో వెళ్తున్నారు. ఈక్రమంలో తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో మహబూబాఘాట్స్ వద్ద రెండో ఘాట్ వరకు చేరుకోగా దట్టమైన పొగమంచు, తేలికపాటి వర్షం కురుస్తోంది. దీంతో రోడ్డు కనిపించక కారు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఈప్రమాదంలో రాధాకృష్ణ, ఆయన కుమారుడు, భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని అటుగా వెళ్తున్న ప్రయాణికులు గమనించి 'డయల్ 100'కు ఫోన్ చేసి కంట్రోల్ రూమ్కు సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న సారంగపూర్ ఎస్సై శ్రీకాంత్, నిర్మల్ డీసీఆర్బీ ఎస్సై గోపీనాథ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి గమనించారు. ఒక లారీని ఆపి దాని తాడును తీసుకుని లోయలో పడిపోయిన వారిని సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం నిర్మల్ ఏరియాస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి రాధాకృష్ణ ఆయన కుటుంబీకులకు సమాచారం చేరవేయడంతో వెంటనే మరో వాహనంలో హైదరాబాద్కు తీసుకువెళ్లారు. రాత్రివేళ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రాణాలకు తెగించి క్షతగాత్రులను బయటకు తీసుకువచ్చిన ఎస్సైలు గోపీనాథ్, శ్రీకాంత్ను ఎస్పీ జానకీ షర్మిల అభినందించారు. కాగా, ప్రమాదంపై మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రమాదంలో గాయపడ్డవారి ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. అయితే ప్రాణాలకు తెగించి క్షతగాత్రులను కాపాడి సురక్షితంగా బయటకు తీసుకువచ్చిన నిర్మల్ డీసీఆర్బీ ఎస్సై, సారంగపూర్ ఎస్సైని అభినందించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



శేక్మోసిన్ (ఫైల్)

ఇచ్చోడ: ఈ నెల 17న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన మండల కేంద్రంలోని ఇస్లాంపూర కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త శేక్మోసిన్ (40) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు ప్లాట్ కొనుగోలు విషయంలో మధ్యవర్తిగా ఉన్నాడు. ప్లాట్ కొనుగోలు చేసిన వ్యక్తి విక్రయించిన వారికి దాదాపుగా రూ.40 లక్షలు ఇవ్వడంలో జాప్యం జరుగుతుండటంతో మోసిన్పై ప్లాట్ ఒత్తిడి పెంచారు. దీంతో మనస్తాపానికి గురై ఈ నెల 17న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆదిలాబాద్లోని ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్లోని యశోద ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం రిమ్స్కు తరలించగా సాయంత్రం మృతి చెందాడు. మృతిని భార్య సల్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు మృతదేహాన్ని అంబులెన్స్ లోనుంచి కిందికి దించేది లేదని కుటుంబ సభ్యులు, కాలనీవాసులు రాత్రి వరకూ భీష్మించుకు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

ఉట్నూర్రూరల్: పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. కెరమెరి మండలం కేలి గ్రామానికి చెందిన భీమేశ్వరి (26)కి ఉట్నూర్ మండలం ఉమ్రి పంచాయతీ పరిధిలోని సాలెగూడకు చెందిన మారుతితో పదేళ్లక్రితం వివాహమైంది. శనివారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ముందుగా ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. తమ కూతురు మృతికి భర్త కుటుంబ సభ్యులే కారణమని మృతురాలి తండ్రి మారుతి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థి ఆత్మహత్య



మహేశ్వర్ (ఫైల్)

ఖానాపూర్: చదువుపై ఒత్తిడితో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని రాజూరా గ్రామానికి చెందిన మలావత్ అమృత, మదన్లాల్నాయక్ దంపతుల పెద్ద కుమారుడు మహేశ్వర్ (18) ఐదు రోజుల క్రితం నిజామాబాద్లోని ఓ ఇనిస్టిట్యూట్లో నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం జాయిన్ అయ్యాడు. శనివారం నిజామాబాద్ నుంచి ఇంటికి వచ్చాడు. అన్నం తిన్న తర్వాత పురుగుల మందు తాగి నురగలు కక్కడంతో కుటుంబ సభ్యులు గమనించి నిర్మల్కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. చదువుపై మానసిక ఒత్తిడితో తన కుమారుడు మృతి చెందాడని విద్యార్థి తండ్రి మదన్లాల్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

చివరి ఆయకట్టుకు నీరందిస్తాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- కడెం ఆయకట్టుకు సాగునీరు విడుదల



కడెం ప్రాజెక్టు ఎడమ కాలువకు నీటిని విడుదల చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కడెం: కడెం ప్రాజెక్ట్ చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం ఎస్ఈ రవీందర్, ఈఈ విఠల్తో కలిసి ప్రాజెక్టు ఎడమ కాలువకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కడెం ప్రాజెక్ట్ రెండేళ్లుగా డేంజర్ జోన్లోకి వెళ్లిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కడెం మరమ్మతులకు రూ.9.26 కోట్లను మంజూరు చేసి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించిందన్నారు. కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తుమ్మల మల్లేశ్, మాజీ ఎంపీపీ అలెగ్జాండర్, మంచిర్యాల జిల్లా నాయకులు త్రిమూర్తి, రాజశేఖర్, రమేశ్రావు, ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

గిరి గ్రామాలను ఏజెన్సీలో విలీనం చేయాలి

- గవర్నర్ సీపీ రాధాకృష్ణన్కు టీఏజీఎస్ వినతి



గవర్నర్కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎదులాపురం: నాన్ ఏజెన్సీలోని వందశాతం గిరిజన జనాభా కలిగిన గ్రామాలను ఏజెన్సీలో విలీనం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్లోని రాజ్భవన్లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ను ఆదివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. 1/70, పేసా ఆదివాసీ చట్టాలు అమలయ్యేలా చూడాలని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న అన్ని శాఖల్లోని బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, గిరిజన విద్యాభివృద్ధికి గాను ఏజెన్సీ డీఎస్సీ వేయాలని విన్నవించారు. ఇందులో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సచిన్, ఉపాధ్యక్షులు భీంరావు, బి.రవికుమార్ తదితరులున్నారు.

వర్షావాస్ మాసాలు ప్రారంభం



ప్రారంభోత్సవానికి హాజరైన బౌద్ధులు

ఆదిలాబాద్రూరల్: బౌద్ధుల పవిత్ర మాసాలైనా ఆషాడ పౌర్ణమి (వర్షావాస్) మాసాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని కైలాస్నగర్లో గల అశోకా బుద్ధ విహార్లో ఆర్య సంఘ మిత్ర ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవానికి భారతీయ బౌద్ధ మహాసభ ఉత్తర తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బౌద్ధ, ధమ్మ వందన, త్రి షరణ పంచశీల, బుద్ధ పూజపాట్, భీమ్ సమరస్, భీమ్ స్ఫూర్తి, మహా బోధిపూజ సంకలప్, తదితర పూజ కార్యక్రమాలు చేశారు.

గురుపౌర్ణమి ఉత్సవాలు



గురుపూజ చేస్తున్న విద్యార్థులు



వేదవ్యాస మహర్షికి పూజలు చేస్తున్న అర్చకులు

బాసర: బాసర వేదభారతి పీఠం ఆధ్వర్యంలో పూర్వ, ప్రస్తుత విద్యార్థులు కలిసి ఆది వారం గురుపౌర్ణమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద విద్యానందగిరి స్వామీజీ మాట్లాడుతూ విశ్వానికి వేదమే గురువు అని, ఆ వేదాన్ని దైవంగా భావించి పఠించాలన్నా రు.

బాసర: బాసర శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు కొనసాగుతున్నాయి. ఆదివారం సరస్వతీ అమ్మవారితోపాటు వ్యాసమహర్షికి అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై పూజలు చేశారు.

దొంగలకే దొంగలు..!

- అటవీశాఖలో అవినీతి బాగోతం
- అక్రమంగా నిల్వ ఉంచిన 50 టేకు దుంగలు గుర్తించిన అధికారులు
- 30 దుంగలు వదిలి.. 20 మాత్రమే స్వాధీనం
- ఇందుకు రూ.1.50 లక్షలు చేతులు మారినట్లు సమాచారం



పట్టుకున్న కలపతో అధికారులు

మంచిర్యాలక్రైం: కలప అక్రమ రవాణాను, వన్యప్రాణులను సంరక్షించాల్సిన అటవీశాఖ అధికారులు.. కంచే చేను మేసిన చందంగా మారారు. తాజాగా అటవీ శాఖ అధికారుల మరో అవినీతి బాగోతం బట్టబయలైంది. భారీగా వేతనాలు తీసుకుంటూనే.. మామూళ్లకు మరిగిన కొంతమంది దొంగలకే దొంగలుగా మారారు. దీంతో కలప అక్రమంగా తరలిపోతోంది. జన్నారం డివిజన్లో పనిచేసిన ఓ అధికారి 2017లో కలప తరలిస్తూ అడ్డంగా మీడియాకు దొరికి పోయాడు. అప్పటి ఉన్నతాధికారులు ఆయనను విధుల నుంచి తొలగించారు. తాజాగా ఇలాంటి ఘటన చెన్నూర్ డివిజన్ పరిధిలో వెలుగు చూసింది. కోటపెల్లి రేంజ్ పరిధిలోని అలుగామలో ప్రాణహిత నది గుండా మహారాష్ట్రకు చెందిన కొందరు స్మగ్లరు, స్థానికంగా జనగామ గ్రామానికి చెందిన మరో కలప స్మగ్లర్ కలిసి మూడు తెప్పెల ద్వారా 50 కలప దుంగలను దాటిస్తున్నట్లు ఎఫ్ఆర్వో రవికి సమాచారం అందింది. ఈ మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవీందర్కు సమాచారం అందించగా ములకలపేట, యెంచవెల్లి ఇన్చార్జి బీట్ ఆఫీసర్ రవీందర్, పిన్నారం, లింగన్నపేట ఇన్చార్జి బీట్ ఆఫీసర్ సత్యనారాయణ, సిర్సా బీట్ ఆఫీసర్ లక్ష్మణ్, కొండంపేట బీట్ ఆఫీసర్ నరేష్ బేస్ క్యాంపు సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో అలుగామ ప్రాణహిత నదీ తీరానికి చేరుకున్నారు. మూడు తెప్పెల ద్వారా తరలించిన 50 కలప దుంగలను స్వాధీనం చేసుకున్నారు. రాత్రంతా అటవీ శాఖ అధికారులు అక్కడే ఉండి ఉదయం వాటిని నదిలో నుంచి బయటకు తీయించారు.

దొరికినవి 50..చూపించినవి 20..

రాత్రి 50 దుంగలను స్వాధీనం చేసుకోగా తెల్లవారే సరికి 30 మాయమయ్యాయి. స్థానికంగా ఉండే కలప స్మగ్లర్కు చెన్నూర్ డివిజన్లో పనిచేసే అటవీ అధికారులతో ఉన్న పరిచయంతో రంగంలోకి దిగి సెటిల్మెంట్ చేసినట్లు తెలిసింది. ఇందుకు రూ.2 లక్షలు డిమాండ్ చేయగా రూ.1.50 లక్షలకు రాత్రే ఒప్పందం కుదిరింది. దీంతో 30 దుంగలను వదిలేసి 20 దుంగలు ప్రాణహిత నదిలో కొట్టుకుపోతుండగా పట్టుకున్నట్లు అధికారులు చూపించారు.

షరామామూలే...

కోటపెల్లి అటవీ శాఖ రేంజ్ పరిధిలో ఇదంత షరామామూలేనని గ్రామస్తులు, కలప స్మగ్లర్లు చర్చించుకోవడం గమనార్హం. కలప స్మగ్లర్లే కొందరు అటవీ శాఖ అధికారులతో చనువుగా ఉంటూ తమకు గిట్టని వారు కలప స్మగ్లింగ్ చేస్తున్నప్పుడు అటవీ అధికారులకు సమాచారం అందించడం, పైగా వాళ్లే సెటిల్మెంట్ చేయడం ఇదంతా ఇక్కడ సర్వసాధారణమేనని ఓ కలప స్మగ్లర్లే 'సాక్షి'కి చెప్పడం గమనార్హం. ఇటీవల అటవీశాఖలో బదిలీలు జరుగుతున్నందువల్ల వెళ్లే ముందు అందిన కాడికి దండుకోవడం, కలప పట్టుకున్నట్లు రికార్డ్లో చూపేందుకు ఆడిన నాటకమనే చర్చ జరుగుతోంది. ఈ విషయమై జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించక పోవడం గమనార్హం.

ఆత్మీయ సమ్మేళనం



ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యాసంవత్సరం పదోతరగతికి చెందిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. నాటి మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుట్టె జనార్దన్, కేంద్రే న్యాను, రామారావ్, నాగోరావ్, దేవిదాస్, ప్రేమ్‌సింగ్, మీర్జా జీలానిబేగ్, గౌస్‌బేగ్, తదితరులు పాల్గొన్నారు.